# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 25-02-2016**

ప్రజలకు తక్కువ ధరకు నిత్యావసర సరుకుల అందాలనే మంచి ఉద్దేశ్యంతో పౌర సరఫరాల శాఖ చేస్తున్న ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాలు, దుర్వినియోగం అరికట్టాల్సిన అవసరం వుందని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు అన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి పౌర సరఫరాల శాఖపై సమీక్ష జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ప్రదర్శించిన అలసత్వం, నిర్లక్ష్యం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగవద్దనీ, ఇందుకోసం కఠినంగా వ్యవహరించాలన్నారు. పేదలకు చేరాల్సిన సరుకులు బ్లాక్ మార్కెట్ కు తరలుతున్నాయని, పౌర సరఫరాల శాఖలో వివిధ విభాగాలు కుమ్మక్కు కావడం వల్లనే అవినీతి సాధ్యమవుతున్నదన్నారు. అక్రమాలకు తావు లేని విధంగా వ్యవస్థను మార్చాలన్నారు. దుబారా, విచ్ఛలవిడితనం తగ్గాలని, నిత్యావసర ధరలు పెరిగినప్పుడు పౌర సరఫరాల శాఖ జోక్యం చేసుకుని ప్రజలకు సరుకులు అందించాలన్నారు.

ప్రభుత్వ సలహాదారుడు జి.ఆర్.రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, సివిల్ సప్లయ్స్ కమిషనర్ రజత్, రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆమ్రపాళి తదితరులు పాల్గొన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**